# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



**విలేకరులు కావలెను**

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 188 | పేజీలు : 08 | శుక్రవారం | 17-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# మళ్లీ... డీలిమిటేషన్ బిల్లు?

**కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి**

- ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్
- సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి
- ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు
- పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని

# హోం వర్క్ గా కల్మా రాయిస్తే..

## క్లాస్ రూమ్‌లో ఇంకేమి బోధిస్తున్నారో సక్సెస్ స్కూల్ ఘటనపై జనసేన సీరియస్


**సైదాబాద్ సక్సెస్ స్కూల్‌లో 'కల్మా'ను హోంవర్క్‌గా ఇవ్వడంపై జనసేన మండిపడింది**

**ఈ ఘటనపై తక్షణ విచారణ జరపాలని డిమాండ్ చేసింది**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, తెలంగాణ బ్యూరో: హైదరాబాద్ సైదాబాద్ సక్సెస్ స్కూల్?లో హిందూ విద్యార్థికి కల్మా చదవాలంటూ హోంవర్క్‌గా ఇచ్చిన వ్యవహారంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. సక్సెస్ స్కూల్ లో విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక మతానికి సంబంధించిన అంశాన్ని హోంవర్క్ గా ఇవ్వడం తీవ్ర ఆపక్షేపణీయం అని, విద్యార్థుల స్కూల్ డైరీలో బహిరంగంగా మతపరమైన అంశాన్ని హోంవర్క్‌గా రాస్తే, తరగతి గదిలో ఇంకేమి బోధిస్తున్నారో? అని అనుమానం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

**గతంలో ఇలాగే జరిగిందా?:**

మదర్సా అయితే మదర్సా అని చెబుతారు, మిషనరీ స్కూల్ అయితే తన ప్రత్యేకతను చెబుతుంది, వేద పాఠశాల అయితే వేదాలు బోధిస్తామని ముందుగానే తెలియజేస్తుంది. తల్లిదండ్రులు కూడా అదే అవగాహనతోనే పిల్లలను అక్కడ చేర్పిస్తారు. మరి 'సక్సెస్ స్కూల్' అని పేరుపెట్టుకుని ఇలాంటి పనులు చేయడం ఎంతవరకు సమంజసం..? అని జనసేన ప్రశ్నించింది. రాష్ట్ర గుర్తింపు పొందిన సాధారణ విద్యాసంస్థల్లో అన్ని మతాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటారని, అలాంటి పాఠశాలల్లో రాజ్యాంగ విలువలు, నైతిక విద్య, విజ్ఞానం బోధించాలి తప్ప, ప్రత్యేకంగా ఒక్క మతాన్ని ప్రోత్సహించకూడదని జనసేన హితవు పలికింది. గతంలో కూడా ఇలాంటి బోధన, హోంవర్క్ ఇచ్చారా? అనే అంశాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కోరింది.




**మత ప్రచార కేంద్రాలు కాకూడదు:**

జనసేన ఏ మతానికి వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా స్పష్టం చేస్తూ.. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ తమ మతాన్ని ఆచరించే హక్కును ఇచ్చిందని గుర్తుచేసింది. విద్యాసంస్థలు రాజ్యాంగ స్ఫూర్తితో విద్యార్థులందరినీ సమానంగా చూడాలని పేర్కొంది. పాఠశాలలు మత ప్రచార వేదికలుగా కాకుండా.. జాతీయత, రాజ్యాంగ స్ఫూర్తి, విజ్ఞానం, నైతిక విలువలను పెంపొందించే విద్యాలయాలుగా ఉండాలని, పిల్లలపై విద్య పేరుతో ఏ మతాన్ని రుద్దే ప్రయత్నాలను అనుమతించరాదని స్పష్టం చేసింది. పాఠశాలలు జాతీయతను నిర్మించే ఆలయాలు కావాలి తప్ప, మత ప్రచార కేంద్రాలు కాకూడదని జనసేన పార్టీ తేల్చి చెప్పింది.

# గాలికి వదిలేశారు

- ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు: బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించలేదని బీఆర్ఎస్ కక్షగట్టిందన్న పొంగులేటి
- సీతారామ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపాటు
- అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

2



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత

# బొట్టు తప్పనిసరి చేస్తాం

- మేం వచ్చాక స్కూళ్లలో హిందూ విద్యార్థులకు బొట్టు తప్పనిసరి చేస్తాం: బండి సంజయ్
- సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలు ఇచ్చిన హోంవర్క్‌పై వివాదం
- కల్మా, ఫతేహా, సూరా చదవాలంటూ డైరీలో హోంవర్క్ రాసిన వైనం
- టీచర్‌ను తొలగించినట్లు వెల్లడించిన యాజమాన్యం
- బీజేపీ అధికారంలోకి వస్తే హిందూ సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామన్న బండి
- సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

2



# రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

- జగన్ అధ్యక్షతన వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం
- కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్
- ప్రభుత్వ భూములను దోచిపెడుతున్నారని మండిపాటు
- అమరావతిలో చదరపు అడుగుకు రూ. 20 వేలకు పైగా ఖర్చు చూపిస్తున్నారని ఆరోపణ
- ప్రతి రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని విమర్శ

2

హైదరాబాద్ పల్స్,అమరావతి

వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్



# ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు

- గోల్కొండలో ఘనంగా ఆషాఢ బోనాలు.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ
- ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన వేలాదిమంది భక్తులు

2



# మమతా బెనర్జీకి మరో షాక్

- రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రుక్మిణి మల్లిక్ రాజీనామా
- తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోన్న రాజీనామాల పర్వం
- బుధవారం టీఎంసీ సీనియర్ నేత మదన్ మిత్రా రాజీనామా
- గురువారం రుక్మిణి మల్లిక్

హైదరాబాద్ పల్స్,డెస్క్

తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. బుధవారం టీఎంసీ సీనియర్ నేత మదన్ మిత్రా తన పదవికి రాజీనామా చేసి తిరుగుబాటు వర్గంలో చేరగా, తాజాగా టీఎంసీ రాజ్యసభ ఎంపీ రుక్మిణి మల్లిక్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్‌ను స్వయంగా కలిసిన ఆమె తన రాజీనామా లేఖను

2



# 'కల్మా' కలకలం..

- సక్సెస్ స్కూల్‌లో 'కల్మా' కలకలం..
- కాంగ్రెస్ పై రాంచందర్ రావు ఫైర్
- సైదాబాద్‌లో ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో ఘటన
- ఇస్లామిక్ సూక్తులు నేర్చుకోవాలంటూ హిందూ విద్యార్థికి హోంవర్క్
- డైరీని గమనించి షాక్ కు గురైన తల్లిదండ్రులు
- స్కూలు గుర్తింపు రద్దు చేయాలన్న రాంచందర్ రావు

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

హైదరాబాద్ పాతబస్తీ పరిధిలోని సైదాబాద్‌లో ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకున్న సంఘటన ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది. అక్కడి 'సక్సెస్ స్కూల్'లో రెండో తరగతి చదువుతున్న ఒక హిందూ విద్యార్థికి...

# పీపీపీతోనే వేగంగా అభివృద్ధి

**'వీజీఎఫ్ విప్లవం'పై సీఎం చంద్రబాబు దృష్టి**

- భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం ఖాయమన్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతోనే వేగంగా అభివృద్ధి సాధ్యమని వెల్లడి
- త్వరలో 'పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'కు రూపకల్పన
- పీపీపీ కింద రూ.1.23 లక్షల కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు
- నిరర్థక ప్రభుత్వ ఆస్తులను అవకాశాలుగా మార్చుకోవాలని ఆదేశం

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానమే కీలకమని, భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్)తో కూడిన

# 9 నెలల్లో కొత్త లుక్..

**నాచారం చెరువు సుందరీకరణ షురూ**

2



- నాచారం పెద్ద చెరువు పునరుద్ధరణ పనులు ప్రారంభం
- రూ.28 కోట్ల వ్యయంతో 9 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక
- చెరువు అభివృద్ధి ద్వారా వరద ముంపు సమస్యకు పరిష్కారం

# మళ్లీ... డీలిమిటేషన్ బిల్లు?

మొదటి పేజీ తరువాయి

పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

# రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్పీ పోస్టులను భర్తీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద స్కామ్ అని ఆరోపించారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకోవడానికి ప్రత్యేకంగా జీవోలు తెచ్చి... ఆ పని పూర్తికాగానే జీవోలను రద్దు చేశారన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు సైతం వారి చేతుల్లోనే ఉన్నాయని, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, జూడో సంఘానికి నారా లోకేశ్ తోడల్లుడు భరత్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారని విమర్శించారు.రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా దోచిపెడుతున్నారని జగన్ మండిపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో చదరపు అడుగుకు రూ. 20,000 పైనే ఖర్చు చూపిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దోపిడీ చేస్తున్నారని, భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు ఒప్పుకోని రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ. 5,000 కోట్ల విలువతో నిర్మితమైన రామాయపట్నం పోర్టును కేవలం రూ. 1,500 కోట్లకే ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పెద్ద కుంభకోణం కాదా? ఇలాంటి ఆదాయ వనరులను ప్రైవేటుకు ఇస్తే రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది?" అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం అప్పులు చేయడంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ధ్వజమెత్తారు. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం పరిమితులను సైతం ఉల్లంఘించి గత రెండేళ్లలోనే రూ. 3.6 లక్షల కోట్ల భారీ అప్పులు చేశారని ఆరోపించారు. ఇంత అప్పు తెచ్చినా... ప్రజలకు, రాష్ట్రానికి చేసింది మాత్రం శూన్యమని విమర్శించారు. ఇసుక, మైన్స్, లిక్కర్ ఇలా ప్రతి రంగంలోనూ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు.

# ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల జాతర హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లంగర్ హౌస్ చౌరస్తా వద్ద శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకతో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు జరిగే బోనాల పండుగకు అంకురార్పణ జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు మధు యాష్కీ గౌడ్, మెట్టు సాయి కుమార్, నూతి శ్రీకాంత్ గౌడ్, కల్వ సుజాతతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.తెలంగాణ జానపద సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ పండుగలో భాగంగా, భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో 'బోనం' సమర్పించారు. అన్నం, బెల్లం, పెరుగుతో నింపిన కుండలను నైవేద్యంగా నివేదించి, అంటువ్యాధుల నుంచి రక్షించి, పాడిపంటలతో రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, భక్తిగీతాల ఆలాపనలతో గోల్కొండ పరిసర ప్రాంతాలు మార్మోగాయి.చారిత్రాత్మక గోల్కొండ కోటలో మొదలైన ఈ ఉత్సవాల కోసం హైదరాబాద్ పోలీసులు పటిష్ఠమైన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గోల్కొండ బోనాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఈ జాతర, రాబోయే వారాల్లో సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయం సహా నగరంలోని ఇతర ప్రధాన ప్రాంతాల్లోనూ వైభవంగా కొనసాగనుంది.

# 'కల్మా' కలకలం..

మొదటి పేజీ తరువాయి

ఇస్లామిక్ పవిత్ర సూక్తులైన 'కల్మా', 'సూరహ్ అల్-ఫాతిహా' చదివి, నేర్చుకు రావాలంటూ ఉపాధ్యాయురాలు హోంవర్క్ ఇవ్వడం, స్కూల్ డైరీలో లిఖితపూర్వకంగా రాయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.బాలుడు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత డైరీని గమనించిన తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్న వయసులోనే విద్యార్థులపై ఇలాంటి మతపరమైన అంశాలను రుద్దడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంధువులు, స్థానికులతో కలిసి నేరుగా స్కూల్‌కు వెళ్లి యాజమాన్యాన్ని సూటిగా నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. బాధితులు వెంటనే సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.విషయం వెలుగులోకి రాగానే అలర్ట్ అయిన సక్సెస్ స్కూల్ యాజమాన్యం.. ఇది సదరు టీచర్ వ్యక్తిగతంగా చేసిన పొరపాటుగా భావిస్తున్నామని పేర్కొంది. ఈ వివాదానికి కారణమైన ఉపాధ్యాయురాలు షేక్ ఆయిషా పర్వీన్‌ను తక్షణమే విధుల్లో నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో తమ విద్యాసంస్థల్లో ఆమెకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని, పాఠశాలలో ఇలాంటి మతపరమైన బోధనలకు తావు లేదని స్పష్టం చేసింది.ఈ ఉదంతంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అత్యంత తీవ్రంగా స్పందించారు. 'కాంగ్రెస్ అంటే ముస్లింలు' అనే ప్రకటనల వల్లే ఇలాంటి శక్తులకు ప్రోత్సాహం లభిస్తోందని మండిపడ్డారు. స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ... చిన్నారిపై మతపరమైన ఒత్తిడి తీసుకురావడం ఘోరమని, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బొట్టు తప్పనిసరి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైదాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని హోంవర్క్ ఇచ్చారన్న వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ ఘటనపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని ఆదేశించడం దుర్మార్గమని విమర్శించారు. సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. సెక్యులర్ సంఘాలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.సైదాబాద్‌లోని సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌లో రెండో తరగతి హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని హోంవర్క్ ఇచ్చినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. స్కూల్ డైరీలో ఈ హోంవర్క్ రాసినట్లు చెబుతున్నారు. మరోవైపు, కల్మా చదవాలని హోంవర్క్ ఇచ్చిన ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి తొలగించినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఇలాంటి ఘటన తమ పాఠశాలలో ఇదే తొలిసారి జరిగిందని వివరణ ఇచ్చింది.ఈ ఘటనపై బీజేపీ నేతలు స్కూల్‌ను ముట్టడిస్తామని హెచ్చరించడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్కూల్‌కు వెళ్లే మార్గాలను మూసివేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఈ ఘటనపై స్పందించారు. తెలంగాణలోని కొన్ని పాఠశాలలు హిందూ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని చిన్నారులను ఇస్లాం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి పాఠశాలలు, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే వారిని జైలుకు పంపాలని అన్నారు.

# 9 నెలల్లో కొత్త లుక్..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని ఉప్పల్ పరిధిలో గల నాచారం పెద్ద చెరువు పునరుజ్జీవం పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు రూ. 28 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను తొమ్మిది నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు.సుమారు 108.30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు. ఇందులో భాగంగా చెరువులో 10 అడుగుల లోతు వరకు పూడిక తీయడం, పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, కట్టను పటిష్ఠం చేయడం వంటి పనులు చేపట్టనున్నారు. కట్టపై పాదచారుల మార్గాలు, ల్యాండ్‌స్కేప్ పార్కులు, చిన్నారుల కోసం ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌లు, యోగా వేదికలను ఏర్పాటు చేయనున్నారు.స్థానికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలకు ఈ ప్రాజెక్టు ద్వారా పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు. చెరువులోకి మురుగునీరు చేరడం, దుర్వాసన, దోమల బెడదతో పాటు సమీప కాలనీల్లో వరద ముంపు సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడం వల్ల భూగర్భ జలమట్టం కూడా మెరుగుపడుతుందని వివరించారు.అనంతరం, కమిషనర్ రంగనాథ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యాప్రాల్‌లోని నాగిరెడ్డి కుంటను సందర్శించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో, ప్రభుత్వ భూముల్లో కబ్జాలు జరుగుతున్నాయని, వరద కాలువలను పూడ్చివేయడం వల్ల తమ కాలనీలు ముంపునకు గురవుతున్నాయని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన కమిషనర్, ఆక్రమణలను తొలగించి, నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గాలికి వదిలేశారు

మొదటి పేజీ తరువాయి

పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు."గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్‌లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత పాలకులు ఉన్న నిధులన్నీ కొల్లగొట్టినా... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు ప్రాజెక్టులను నడిపిస్తోందని పొంగులేటి వివరించారు. గతంలో ఈ సీతారామ ప్రాజెక్ట్‌కు కేవలం రూ. 115 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని... కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం నిధులిచ్చి, 1,480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలను తీరుస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రస్తుతం 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ కరవు నుంచి రైతులను కాపాడుతున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.


# పీపీపీతోనే వేగంగా అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టులు విప్లవాత్మక మార్పులు తేనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పీపీపీ ప్రాజెక్టులు, ప్రభుత్వ వ్యయంపై గురువారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. త్వరలోనే 'ఆంధ్రప్రదేశ్ పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'ను కేబినెట్ ముందుకు తీసుకురావాలని, దీనికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయాలని ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పర్యాటకం సహా వివిధ రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు పీపీపీ విధానంలో పురోగతిలో ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు సీఎంకు వివరించారు. పీపీపీ కింద చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణ విధానాన్ని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని, ఈ ప్రాజెక్టులకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని తెలిపారు. అలాగే, విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు కేంద్రం రూ.178 కోట్ల వీజీఎఫ్ అందిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రతీ ప్రాజెక్టును ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టులలో స్థానిక మత్స్యకారులను భాగస్వాములను చేసి వారికి ప్రయోజనం చేకూర్చాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వం వద్ద నిరుపయోగంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మార్చుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని బస్టాండ్ల వద్ద ఉన్న భూములను వాణిజ్యపరంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఫైనాన్షియల్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. బలహీన వర్గాల విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు, రెసిడెన్షియల్ హాస్టళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# మమతా బెనర్జీకి మరో షాక్

మొదటి పేజీ తరువాయి



అందజేశారు. రాజ్యసభ సభ్యత్వానికి చేసిన రాజీనామాను తక్షణమే ఆమోదించాలని తన లేఖలో పేర్కొన్నారు. బంగాల్‌లో అధికారాన్ని కోల్పోయినప్పటి నుంచి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన నాల్గవ టీఎంసీ ఎంపీగా రుక్మిణి మల్లిక్ నిలిచారు. రుక్మిణి మల్లిక్ కంటే ముందే టీఎంసీకి చెందిన ముగ్గురు కీలక రాజ్యసభ సభ్యులు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారాయిక్ తమ పదవులకు రాజీనామా చేశారు. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయాన్ని చవిచూసినప్పటి నుంచి ఆ పార్టీలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ క్రమంలోనే రుక్మిణి మల్లిక్ తన ఎంపీ పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. అయితే, రాజీనామా అనంతరం రుక్మిణి, బీజేపీ నాయకుడు భూపేంద్ర యాదవ్?ను ఆయన నివాసంలో కలిశారు. దీంతో ఆమె కాషాయ పార్టీలో చేరతారా లేక అసమ్మతి ఎంపీల పక్షాన చేరతారా అనే ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది.

**రుక్మిణి మల్లిక్‌ను మమతానే ఎంపిక చేశారు!**

రాజ్యసభకు టీఎంసీ ప్రతిపాదించిన సెలబ్రిటీ నామినీల్లో ఒకరైన మల్లిక్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో మమతా బెనర్జీ ఎంపిక చేశారు. ఆమె మార్చి 5న సుప్రీం కోర్టు న్యాయవాది మేనకా గురుస్వామి, మాజీ ఐపీఎస్ అధికారి రాజీవ్ కుమార్‌లతో పాటు తన నామినేషన్‌ను దాఖలు చేశారు. నెల రోజుల తర్వాత ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ఆమె పార్లమెంటు సమావేశాలకు ఒక్కసారి కూడా హాజరుకాలేదు. బంగాల్‌లోని ప్రముఖ సినీ నటీమణుల్లో ఒకరైన, సీనియర్ నటుడు రంజిత్ మల్లిక్ కుమార్తె అయిన కోయల్, రాజ్యసభకు నామినేట్ కావడానికి కేవలం ఒక నెల ముందు మాత్రమే రాజకీయాల్లోకి ప్రవేశించారు. ప్రముఖ ప్రజా వ్యక్తులను పార్లమెంటుకు తీసుకురావాలనే మమతా బెనర్జీ విధానంలో భాగంగానే ఆమె నామినేషన్ జరిగినట్లు భావించారు."ఇది నా జీవితంలో ఇదొక కొత్త దశ. నేను చేపట్టబోయే బాధ్యత కోసం అందరి ఆశీస్సులు కోరుతున్నాను. ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఆలోచన చాలా కాలంగా నా మనసులో ఉంది. ఆ అవకాశం లభించడం నా అదృష్టం," అని మార్చిలో తన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆమె పేర్కొన్నారు.

# ఆలేరులో రూ.2.60 కోట్లతో 'కచ్చా' కాలువలకు శాశ్వత పరిష్కారం...

**పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యం**

**నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదు**

**నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ**

**ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు పట్టణంలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూ,2.60 కోట్ల వ్యయంతో "కచ్చా" కాలువలను సీసీ కాలువలుగా నిర్మిస్తున్నట్లు ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్ తెలిపారు. గురువారం చేపట్టిన కాలువల నిర్మాణ పనులను చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో కచ్చా కాలువల కారణంగా వర్షపు నీరు నిలిచిపోయి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ప్రస్తుతం రూ. 2.60 కోట్లతో చేపట్టిన సీసీ కాలువల నిర్మాణంతో వర్షపు నీటి పారుదల మెరుగుపడి ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య సదుపాయాల అభివృద్ధికి మున్సిపాలిటీ ప్రత్యేక



ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సహకారంతో ఆలేరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ మరియమ్మ మార్క్, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ నర్సయ్య ఆంజనేయులు, పదో వార్డు కౌన్సిలర్లు మల్లెల శ్రీకాంత్, సరిత, 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ జెట్టి సిద్ధిరు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి సహిత శివాలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

**రఘునాథపురంలో నూతన ఆలయ నిర్మాణం కోసం అంచనా విలువ..**

**ప్లానింగ్ వివరాలు సేకరణ...**

**పురాతనమైన శివాలయం పునర్నిర్మాణం కోసం తప్పకుండా సహకరిస్తాం**

**సి.జి.ఎస్ ద్వారా నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ**

**ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులు**

**దేవాదాయ శాఖ... దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం...**

**రఘునాథపురం సర్పంచ్ మరియు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ పల్లె సంతోష్ గౌడ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో అతి పురాతనమైన దాదాపు 200 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి సహిత శివాలయాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం కోసం గురువారం రోజు దేవాదాయ శాఖ ఏఈ మరియు స్థపతి కే. వెంకటేశ్వర్లు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా నూతన ఆలయ నిర్మాణం కోసం అంచనా విలువ మరియు ప్లానింగ్ ను ఇవ్వడం జరిగింది. అతి పురాతనమైన శివాలయం పునర్నిర్మాణం కోసం తప్పకుండా సహకరిస్తామని సి.జి.ఎస్ ద్వారా నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ సర్పంచ్ మరియు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ, దేవాదాయ శాఖ మరియు దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది. అంతకు ముందు రఘునాథపురం దేవాలయ ట్రస్ట్ చైర్మన్, సభ్యులు ఘనంగా దేవాదాయ శాఖ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచకొండ స్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు, దేవాలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటేశం, కోశాధికారి కటకం చిన్న వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి శ్రీధర్, కార్యదర్శి పొట్టబత్తిని మల్లికార్జున్, సహాయ కార్యదర్శి



లోక శ్రీశైలం, గౌరవ సలహాదారులు చంద్రశేఖర్ శర్మ, చింతపండు శ్రీధర్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, ధర్మకర్తలు కలకుంట్ల పోచయ్య, బందెల యాదగిరి, కుందనపల్లి నర్సింలు, కటకం నాగభూషణం, బత్తెం సిద్ధిరాములు, ఎక్స్ అఫీషియో సభ్యులు కటకం సంతోష్, మ్యాక ఐలయ్య, వడ్లకొండ రమేష్, వార్డ్ మెంబెర్స్ అక్షయ్ కుమార్, వలబోజు అఖిల్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, బొద్దుల శ్రీకాంత్, మార్కశివ గౌడ్, నీల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌పై ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం

**చుట్టుపక్కల గ్రామ ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడాలని ఎల్ హెచ్ పి ఎస్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ పల్స్, జులై 16, షాద్నగర్ :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డి.కే. అరుణకి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నేతృత్వంలో, ఎల్ హెచ్ పి ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు మీట్టు నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వల్ల సిద్ధాపూర్‌తో పాటు పరిసర తండాలు, గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. డంపింగ్ యార్డ్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదంతో పాటు గాలి కాలుష్యం, దుర్వాసనలు, ప్రజల ఆరోగ్య సమస్యలు, వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే డంపింగ్ యార్డ్‌కు అతి సమీపంలో తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయం (కేజీ టు పీజీ) ఉండటం వల్ల వందలాది మంది విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని, భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన జంగర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రం కూడా సమీపంలో ఉండటంతో ఆ ప్రాంత పవిత్రతకు భంగం కలిగే అవకాశం ఉందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డి.కే.అరుణ ని కోరారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఎల్ హెచ్ పి ఎస్ తెలిపింది, ఈ సమావేశంలో డంపింగ్



యార్డ్ వ్యతిరేక కమిటీ ప్రధాన కార్యదర్శి బిచ్య నాయక్, కార్యదర్శులు రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సంతోష్ నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి వచ్చాక హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తాం: బండి సంజయ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, తెలంగాణ బ్యూరో:** రాష్ట్ర రాజధాని సైదాబాద్‌లోని సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌లో హిందూ విద్యార్థులకు కల్మా, సురా ఫతేహా చదవాలంటూ హోంవర్క్ ఇచ్చారన్న వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బరితెగించి బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారని కల్మా, సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గం అని మండిపడ్డారు. సక్సెస్ స్కూల్?పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తాజాగా ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ఈ ఘటనను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ ఘటనపై సెక్యులర్ సంఘాలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని తాము అధికారంలోకి రాగానే హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామన్నారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో

**వదిలేస్తే రాష్ట్రమంతా విస్తరించే ప్రమాదం:**

ఇటీవల ఆటో డ్రైవర్ భరత్ ను పోలీసులు, మజ్లిస్ నాయకులు వేధింపులకు గురి చేశారని భరత్?ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. ఇలాంటి ఘటనలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తే తెలంగాణ అంతటా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? హిందువులను కించపర్చేలా ఉర్దూలో



ఆటోల్లో, గోడలపై రాసుకున్న వాళ్లపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. మజ్లిస్ వాళ్లకో న్యాయం? భరత్ కు మరో న్యాయమా అని ప్రశ్నించారు.

# తహసీల్దార్ రవికుమార్ నేత ను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

**జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రవణ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నూతన తహసిల్దారుగా గోలి రవికుమార్ నేత ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం రాజపేట వారి కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ నేత, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ నేత, వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . ఈ సందర్భంగా వారిని చేనేత శాలువాలతో సత్కరించి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి మహా లడ్డు ప్రసాదాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికుమార్ నేత, పద్మశాలి జిల్లా, రాష్ట్ర నాయకులను వారు అభినందించారు

# అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**హైదరాబాద్ పల్స్, జూలై 16, నరసింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా పర్యటించారు. అనంతరం లోక్యతండ గ్రామ పంచాయతీలో ఎస్‌ఆర్ దరఖాస్తులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ బాబు, సర్పంచ్ రాజేందర్ నాయక్, ఏఎస్‌ఓ కిరణ్, సెక్రటరీ వెంకటేశ్వర్లు, బిఎల్వోలు హరిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద పవర్ బోర్‌వెల్

**బాపూజీ నగర్‌లో ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే**



**బోయినపల్లి, జూలై 16,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ గణేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందుకోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన నిధులతో బోయిన్‌పల్లి లోని, వార్డ్ ఒకటి బాపూజీ నగర్ లో ఏర్పాటు చేస్తున్న పవర్ బోర్‌వెల్ ఏర్పాటును వార్డ్ ఒకటి బాపూజీ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతీ గౌడ్, వార్డు ఒకటి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోమతి, కంటోన్మెంట్ బోర్డు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. శుద్ధమైన నీరు ఆరోగ్యకరమైన జీవనం అనే నినాదంతో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి ఈ బోర్‌వెల్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అనంతరం పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపూజీ నగర్ మరియు పరిసర ప్రాంతాల కాలనీ వాసులు పాలుపంచుకున్నారు.

# తెలంగాణ ప్రజలకు అలర్ట్.. రాగల మూడు రోజులు వర్షాలు!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, వెబ్ డెస్క్:** తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదతో పాటు పరిసర ప్రాంతాలలో సాయంత్రం, రాత్రి వేళల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. పగటిపూట ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని అంచనా వేశారు.

ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాలపై ప్రభావం..

తీవ్ర అల్పపీడన ప్రభావం ప్రధానంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ పరిధిలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, వరంగల్, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో వర్షాలు అధికంగా ఎక్కువగా ఉండే అవకాశం వాతావరణ శాఖ అంచనా వేసింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# వర్ష కరుణ కోసం బొడ్రాయికి జలాభిషేకం

## చిలుకోడు గ్రామంలో మహిళల భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ పల్స్, జూలై 16, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గురువారం గ్రామ మహిళలు బొడ్రాయికి జల బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ రామనబోయిన రాజు ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి వర్షదేవుని కరుణ కోరారు. గ్రామ సంప్రదాయం ప్రకారం నిర్వహించిన ఈ పూజల్లో వర్షాభావం తొలగిపోయి చెరువులు, కుంటలు నిండిపోవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టాలు తొలగాలని మహిళలు ప్రార్థించారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొని ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు మాట్లాడుతూ వ్యవసాయానికి వర్షాలే జీవనాధారమని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థిస్తున్నారని అన్నారు. ఉప సర్పంచ్ రామనబోయిన రాజు మాట్లాడుతూ గ్రామ సంప్రదాయాలను కొనసాగిస్తూ మహిళలు నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు గ్రామ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సమృద్ధిగా వర్షాలు కురిసి గ్రామం సస్యశ్యామలం కావాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు.



# పటాన్‌చెరు పరిధిలో మహిళ అనుమానాస్పదంగా మృతి.!

## ఒఆర్ఆర్ సర్వీస్‌రోడ్ చెట్ల ప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహం

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 16 :** ఒఆర్ఆర్ సర్వీస్‌రోడ్ చెట్ల ప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహం తలపై తీవ్ర గాయాలొడంతో హత్యే అనుమానం.లిక్లూస్–ఫోరెన్సిక్ టీమ్ దర్యాప్తుడీసీపీ శ్రీనివాస్:లి నిందితులను త్వరలో పట్టుకుంటాం సబ్‌హెడ్‌లు: మృతురాలిని 40 ఏళ్ల మంజులగా గుర్తించారు; అంబేద్కర్‌నగర్ వద్ద నివాసంఇనుపరాడ్లు, కట్టెలతో తలపై బారిఉట్టాల్సిన చెయ్యులు; బట్టలు కూడా చితికిలబడిన స్థితిఘటన స్థానంలో పోలీసులు రాతి వెల్త; మృతదేహాన్ని స్వాధీనం చేసి పోస్టుమార్టం నిర్వాహణకు తరలించారు.సంగారెడ్డి: పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో ఒక మహిళ మృతదేహం నమోదైంది. ఆదివారం ఉదయం ఒఆర్ఆర్ సర్వీస్‌రోడ్ దగ్గరున్న చెట్ల ప్రాంతంలో స్థానికులు గుర్తించగా సమాచారం అందుకున్న పటాన్‌చెరు పోలీసులు అక్కడకు చేరుకోగా ఆ మహిళ మృతంగా ఉన్నట్లు గుర్తించారు.పోలీసుల పర్యవేక్షణలో జరిగిన ప్రారంభ దర్యాప్తులో మృతురాలిని సదాశివపేటకు చెందిన 40 ఏళ్ల మంజులగా గుర్తించారు. ఆమె ప్రస్తుతం పటాన్‌చెరు పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తోందని పోలీసులు తెలిపారు. మృతదేహంపై పరిశీలనలో తలపై తీవ్ర గాయాలున్నట్టు వెలుగు చూసింది. లక్ష్యంగా ఉండే గాయాల ఆధారంగా పోలీసులు ఇనుపరాడ్లు, కట్టెలతో తలపై బారిఉట్టి హత్య చేసిన ఆశ వ్యక్తం చేస్తున్నారు.స్థల పరిశీలనలో మృతురాలు వేసుకున్న బట్టలు చన్నారు; బట్టలు కూడా చితికిలబడ్డ స్థితిలో ఉన్నాయని క్లూస్ టీమ్ బిబీలించింది. ఘటన స్థలానికి క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ విభాగం సిబ్బంది చేరుకుని సూత్రప్రాయంగా నిలిచిన విశేషాలన్ని సేకరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం జ్యోతిర్మయ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టంలో మరింత సమాచారం వెలువడనుందని, హత్యకారణాలను తేల్చడానికి అవసరమైన అన్ని ఫారెన్‌సిక్ పరీక్షలు నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.డీసీపీ శ్రీనివాస్ తెలిపారు, **"ప్రారంభ గుర్తింపు ప్రకారం మృతురాలు మంజులగా గుర్తించాం.** మృతదేహంపై తలపై తీవ్ర గాయాలు కనపడినందున ఇది సాధారణ మరణం కాదని అనుమానం. గుట్టరహస్యాలను వెలికి తీయడానికి క్లూస్, ఫోరెన్సిక్, స్థానిక పోలీసులు కలిసి విచారణను వేగవంతం చేశారు. నిర్దిష్ట నగదు, మోసల్లాంటి అంశాలను కూడా పరిశీలిస్తాం. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, ఏవైనా సరైన సమాచారం ఉన్నవారు పోలీసులకు అందజేయాలని



కోరుతున్నాం."పటాన్‌చెరు పోలీసులు స్థానికుల నుంచి శాసనీయ సహాయాన్ని కోరారు. ప్రస్తుతం కేసు విచారణలో కీలక సాక్ష్యాలు, సీసీ కెమెరా ఫుటేజ్, స్థానికుల ఆద్యంత పరిశీలన ద్వారా మరిన్ని వివరాలు సేకరించేందుకు దృష్టి కేంద్రీకరించారు.

# మేడమ్.. 700 మంది అమ్మాయిలకు రెండే టాయిలెట్లు..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, మహబూబాబాద్ జిల్లా:** తమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలపై తెలంగాణ గిరిజన బాలికల వసతి గృహం విద్యార్థినులు రోడ్డెక్కారు. హాస్టల్‌లో అపరిశుభ్ర వాతావరణంలో ఉండలేకపోతున్నామని, 700 మంది అమ్మాయిలకు కేవలం రెండు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని బాధిత విద్యార్థినులు వాపోయారు. ఈ విషయంపై ఇప్పటికే హాస్టల్ యాజమాన్యానికి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదు. ఇప్పటికైనా మీరు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించండి అని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు.మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో సుమారు 700 మంది విద్యార్థినులు ఉంటున్నారు. అయితే హాస్టల్‌లో నెలకొన్ని అపరిష్కృత సమస్యలపై గురువారం విద్యార్థినులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు తమ బాధను మీడియాకు చెప్పుకున్నారు.మాకు దోమలు, పురుగులు కుట్టి శరీరం మొత్తం అలర్జీ లాగా అవుతుంది. రూల్ నంబర్లు వేసి మాతో బాత్రూంలు క్లీన్ చేయిస్తున్నారు. ఇదేంటని అడిగితే వేధిస్తున్నారు. మేం పిల్లలం. తలా 20 రూపాయలు ఇస్తే బాత్రూంలు క్లీన్ చేయిస్తాం, లేదంటే మీరే చేసుకోండి అని ప్రిన్సిపాల్ మేడం అంటుంది. సంవత్సరం నుండి సరిగ్గా నీళ్లు రావట్లేదు. అడిగితే మార్కులు కట్ చేసి ఫెయిల్ చేస్తామని భయపెడుతున్నారని గురుకుల పాఠశాల బాలికలు ఆవేదన వ్యక్తం చేశారు.నెల రోజులుగా తాగునీరు రావడం లేదని, వాష్‌రూమ్‌లలో కూడా నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు పేర్కొన్నారు. పంప్ రిపేర్ చేయించమని ఉపాధ్యాయులను అడిగితే, వాళ్లు మమ్మల్నే తిరిగి డబ్బులు అడిగి వేధిస్తున్నారని.. తమకు వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని **విద్యార్థినులు డిమాండ్ చేశారు.**

మంత్రి సీతక్క జోక్యంతో శాంతించిన విద్యార్థినులు



ఇది గిరిజన బాలికల ఆవేదన.!

విద్యార్థినుల సమస్యలపై మంత్రి సీతక్క స్పందించారు. టాయిలెట్ల కొరతను తీర్చుతామని, పరిశుభ్రత విషయంలో చర్యలు తీసుకుంటామని విద్యార్థినులకు ఆమె హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించిన హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మంత్రి సీతక్క జోక్యంతో విద్యార్థినులు శాంతించి, తిరిగి హాస్టల్‌కు వెళ్లిపోయారు.

# అంగన్వాడీ కేంద్ర్రాలపై పర్యవేక్షణ కరువు

## పలుచోట్ల డుమ్మాకొడుతున్న కొందరు టీచర్లు



**హైదరాబాద్ పల్స్, జూలై 16, నరసింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో టీచర్లు సమయపాలన పాటించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు టీచర్ ఉండాల్సి ఉండగా, వారు సమయానికి రాకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాగైతే అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు చదువులు ఎలా కొనసాగుతాయని స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. అంగన్వాడీ సెంటర్ కు వెళ్లి చూస్తే పిల్లలు వచ్చి కూర్చున్నాక కూడా టీచర్ రాకపోవడంతో అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న ఆయా అన్ని చూసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు, సూపర్ వైజర్లు అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి**

**రెడ్డిపాలెం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభం**



**హైదరాబాద్ పల్స్, జూలై 16, షాద్నగర్ :** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి నేడు రెడ్డిపాలెం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే నేడు రెడ్డిపాలెం గ్రామంలో డ్రైనేజీ పనులను ప్రారంభించామని తెలిపారు. మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రం రెడ్డి వార్డు మెంబర్లు పవిత్ర జయేందర్ రెడ్డి, స్వాతి రాజేష్, జార్జి రెడ్డి,సుజనమ్మ మరియు గ్రామ పెద్దలు మర్రెడ్డి, జార్జి రెడ్డి,బాల్ రెడ్డి, దర్శన్, జంగయ్య, ఇన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బజార్లో జగన్నాథ రథయాత్ర వేడుకలు

**ఎం.సీ.ఈ.ఎం.ఈ ఆలయంలో ఘనంగా నిర్వహణ**





**లాల్ బజార్, జూలై 16, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని లాల్‌బజార్ ఎం.సీ.ఈ.ఎం.ఈ ఆలయంలో ఒడియా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ జగన్నాథ రథయాత్ర పూజా వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.సీ.ఈ.ఎం.ఈ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై జగన్నాథ్"నినాదాలతో రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఒడియా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎం.సీ.ఈ.ఎం.ఈ అధికారులు, సైనిక సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు. జగన్నాథ రథయాత్ర సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ ఆర్.ఆర్.మహా పత్ర, సుధీర్ పాధ్యే, స్థితనసు పనిగ్రే, అక్షయ్ పాండా, మనోజ్ శశు తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవా కరుణించు : రైతాంగం

### ఎండిపోతున్న నారుమళ్లు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా :**
చర్ల మండలం లో 20 రోజుల నుంచి సరైన వర్షపాతం లేకపోవడంతో నారుమల్లు ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చర్ల మండలం చర్ల గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ అనే రైతుకు చర్ల శివారు ప్రాంతంలో కొంత వ్యవసాయ భూమి ఉంది. ఖరీఫ్ సీజన్ లో వరి పంట సాగు చేసేందుకు వరినారు పోశారు. వర్షం లేక వరినారు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో చేసేదిలేక ఎండిపోతున్న వరినారు ను కాపాడు కోవడం కోసం భార్య భర్తలు సమీపంలో ఉన్న ఓ మడుగు నుంచి బిందెలతో నీళ్లు తెచ్చి వరినారు మడికి తడి పెడుతున్నామని దంపతులిద్దరూ తెలిపారు. సరైన వర్షపాతం నమోదు కాకపోతే తెలంగాణ రాష్ట్రంలో కరువు వచ్చిన ఆశ్చర్యపోనవసరం లేదని రైతు తెలిపారు.

## నేడు శ్రీగిరి సంకల్ప సిద్ధిని దర్శించుకొనున్న శ్రీ మనోహర్ రాజు గురూజీ

### శ్రీ సుదర్శన నారసింహ హోమంలో పాల్గొననున్న పీఠాధిపతులు శ్రీ కాసు మనోహర్ రాజు గురూజీ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** శ్రీ శివపరాశక్తి పీఠం వ్యవస్థాపకులు మరియు పీఠాధిపతులు శ్రీ కాసు మనోహర్ రాజు గురూజీ యాదాద్రి జిల్లా రాజపేట మండల పరిదిలో గల రేణికుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంనకు ఈ శనివారం రోజున విచ్చేయనున్నారు. ముందుగా శ్రీ వరాహ స్వామి ధర్శనం తదనంతరం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారినీ ధర్శించుకుని, తదనంతరం శ్రీ సుదర్శన నారసింహ హోమంలో పాల్గొని శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సకుటుంబ సపరివార సమేతంగా కళ్యాణం జరిపించి, శ్రీ జగన్నాధ రథోత్సవంలో పాల్గొనటం జరుగుతుంది. తదనంతరం గురూజీ స్వహస్తములతో అన్నప్రసాద వితరణ గావించటం జరుగుతుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురూజీ ఆశీస్సులు పొందగలరని కోరుచున్నాము.

## విద్యుత్ సంక్షోభం దిశగా తెలంగాణ

**- థర్మల్ కేంద్రాల్లో బొగ్గు లేదు**

**- కరెంట్ కోతలపై హరీశ్‌రావు ఫైర్**

హైదరాబాద్
రాష్ట్రంలో ముందు చూపు లేని పాలన కారణంగా తెలంగాణ మళ్లీ విద్యుత్ సంక్షోభం దిశగా వెళుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో కరెంట్ పోతే వార్తగా ఉండేదని, ఇప్పుడు కరెంట్ వస్తేనే వార్త అయ్యే పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు లేకపోవడం వల్లే విద్యుత్ కోతలు వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నమని అన్నారు.కొత్తగూడెం, కాకతీయ, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కేవలం ఆరు నుంచి ఏడు రోజులకే సరిపడా బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. యాదాద్రి ప్లాంట్‌లో బొగ్గు కొరతతో రెండు యూనిట్లు నిలిచిపోయాయని, భద్రాద్రి ప్లాంట్‌లో నిర్వహణ వైఫల్యంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 7,180 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ, బుధవారం కేవలం 3,190 మెగావాట్లే ఉత్పత్తి చేశారని, అంటే కేవలం 44 శాతం సామర్థ్యాన్నే వినియోగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ థర్మల్ కేంద్రాలకు నాసిరకం బొగ్గు సరఫరా చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో మొత్తం 23 వేల మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం ఉన్నప్పటికీ ఉత్పత్తి తగ్గిపోవడంతో ప్రభుత్వం అధిక ధరలకు రోజుకు 80 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పవర్ ఎక్స్చేంజ్ నుంచి కొనుగోలు చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు.రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించకపోతే బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. సమావేశంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఉద్యోగ సంఘాల నాయకుడు దేవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలో ఘనంగా ఆషాఢమాస బోనాల జాతర..

## మహంకాళి అమ్మవారికి బంగారు బోనం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాఢమాస బోనాల జాతర గోల్కొండ కోటపై అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఆషాడ మాసం సందర్భంగా ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీలో భాగంగా కుమ్మర్లు జగదాంబ మహంకాళి అమ్మవారికి 11 బోనాలతో కూడిన తొలిబోనాన్ని సమర్పించారు. రాష్ట్రప్రభుత్వం తరపున లంగర్‌హౌస్ నుండి బంగారు బోనం అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించారు. డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాల పండుగ ఘనంగా జరుగుతుంది.

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు**
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో వారు పాల్గొన్నారు . వారు ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. నేడు గోల్కొండ కోట పరిసరాలన్నీ భక్తుల రద్దీతో శోభాయమానంగా మారాయి. కోట వైపు వచ్చే దారులు అన్నీ భక్త జన సందోహంతో కిటకిటలాడాయి.

**బోనాల పండుగకు భద్రత కట్టుదిట్టం:**
భక్తుల రద్దీ దృష్ట్యా చైన్ స్నాచింగ్స్, పిక్‌పాకెటింగ్ నివారణకు హైదరాబాద్ పోలీసులు మోస్ట్ వాంటెడ్ నేరగాళ్ల ఫొటోలతో కూడిన ప్రత్యేక బ్యానర్లను ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆషాడ మాసం బోనాలు నేటినుంచి ప్రారంభమైన సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలియజేశారు.

**తెలంగాణా ఆత్మను చాటే మహోత్సవం అన్న గవర్నర్**
బోనాలు తెలంగాణ ఆత్మను చాటే మహోత్సవమని, ఇది కేవలం పండుగ మాత్రమే కాదని, ప్రజల విశ్వాసానికి ప్రతీక అని గవర్నర్ పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. జంట నగరాల్లో జరిగే ఈ వేడుకలు రాష్ట్ర గంగా-జమున తహజీబ్‌కు, లౌకిక స్ఫూర్తికి నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు.

**3 వేలకు పైగా ఆలయాలలో ప్రభుత్వం ఘనంగా బోనాల పండుగ ఏర్పాట్లు**
భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని 3 వేలకు పైగా ఆలయాలలో ప్రభుత్వం ఘనంగా బోనాల జాతరకు ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.



# కల్లుగీత అమరుల యాదిలో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ...

**ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు కల్లుగీత అమరుల యాదిలో బస్సు యాత్రను జయప్రదం చేయండి....**

**ఆగస్టు 9న యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తున్న సందర్భంలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలకాలి...**

**బోలగానీ జయరాములు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం, హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ ఇప్పుడు వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పునరాంకితం కావడానికి సంఘం నాయకులు గీత కార్మికులు ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18న హైదరాబాదులో పాపన్న జయంతి రోజున ముగుస్తున్న ఇట్టి కార్యక్రమాన్ని కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగానీ జయరాములు గీత కార్మికులను కోరారు.గురువారం రోజున భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగినది. ఇట్టి సమావేశంలో అమరులు యాదిలో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి జరిగిన సమావేశంలో పాల్గొని జయరాములు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది గీత కార్మికులు వృత్తిలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తిని ఈ వృత్తి రక్షణకు కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడం వృత్తిలో ప్రమాదానికి గురై ఎక్స్ గ్రేషియా మంజూరూ కాకపోవడం గీత కార్మికులకు రావలసిన డబ్బులను విడుదల చేయకపోవడం గీత కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో కల్లుగీత కార్మికులకు అనేక రకమైన వాగ్దానాలు ఇచ్చిందని ఇప్పటివరకు వాటిని అమలు చేసిన పరిస్థితి లేదని అందుకే కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో సంఘం నాయకత్వన జరిగిన పోరాటాల వల్ల అనేక హక్కులను సాధించుకున్న చరిత్ర కల్లు గీత కార్మికులదని ఇప్పుడు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలను ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెస్తానే తమ సమస్యల పరిష్కారం



అవుతాయని అందుకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులలో చైతన్యం తీసుకురావడానికి ఈ బస్సు యాత్ర ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ బస్సు యాత్ర ఆగస్టు 9న యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తుందని జిల్లాకు వచ్చిన సందర్భంలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలుకుతూ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, కొండ అశోక్, అంతటి అశోక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు జిల్లా కమిటీ సభ్యులు రాంపల్లి సోములు, కోరుకోప్పల కిష్టయ్య, ఎరుకల బిక్షపతి, భామండ్ల పెల్లి బాలరాజు, మారగోని అశోక్, కొక్కొండ లింగయ్య, గడ్డం దశరథ, మల్లెగోని లక్ష్మయ్య, కూనూర్ మల్లేష్, పల్సము స్వామి, మరగోని శ్రీ రామూర్తి, పాండవుల లక్ష్మణ్, చెరుకు బాలరాజు, పంజాల నర్సయ్య, పర్కాల అంజయ్య, కుర్మెండ్ల ఈశ్వర్, బతిని సత్యనారాయణ, సార ఐలయ్య, కొల కృష్ణ, పూజారి సైదులు, మునుకుంట్ల లెనిన్, తాళ్ళపల్లి అంజయ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# "బ్రహ్మోస్" విశ్వరూపం.. ఆ దేశాల రక్షణ ఇక భారత్ చేతుల్లో!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, సెంట్రల్ డెస్క్ :**
దశాబ్దాల తరబడి ప్రపంచంలోనే అత్యధికంగా సైనిక సామాగ్రిని దిగుమతి చేసుకునే దేశాల జాబితాలో ముందుండే భారత్, ఇప్పుడు ఆ ముద్రను చెరిపేసుకుంటోంది. సొంతంగా తయారు చేసిన అత్యాధునిక ఆయుధాలను విదేశాలకు విక్రయిస్తూ రక్షణ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. దేశీయంగా రక్షణ ఉత్పత్తుల తయారీ ఈ ఆర్థిక సంవత్సరంలో (2025-26) ఏకంగా రూ.1.78 లక్షల కోట్ల ఆల్‌టైమ్ హై రికార్డును తాకింది.ఇందులో రక్షణ రంగ ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే 60 శాతానికి పైగా పెరగడం విశేషం. రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 62.66 శాతం వృద్ధితో రికార్డు స్థాయిలో రూ.38,424 కోట్లకు చేరుకున్నాయి.

**'బ్రహ్మోస్' క్షిపణికి పెరుగుతున్న క్రేజ్:**
భారత రక్షణ రంగానికి సంబంధించి ఇటీవల ఒక కీలక మైలురాయి నమోదైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇండోనేషియా పర్యటన సందర్భంగా, భారత్ నుంచి అత్యాధునిక 'బ్రహ్మోస్' సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేసేందుకు ఇండోనేషియా అధికారికంగా ఒప్పందం కుదుర్చుకుంది. ఫిలిప్పీన్స్, వియత్నాంల తర్వాత ఈ క్షిపణిని కొనుగోలు చేస్తున్న మూడో అంతర్జాతీయ దేశం ఇదే.సుమారు 200 మిలియన్ డాలర్ల నుంచి 630 మిలియన్ డాలర్ల విలువైన ఈ రక్షణ ఒప్పందంలో క్షిపణి బ్యాటరీలు, తీరప్రాంత రక్షణ వ్యవస్థలు మరియు శిక్షణ కూడా భాగం. భారతదేశపు బ్రహ్మపుత్ర, రష్యాకు చెందిన మోస్క్వా నదుల పేర్ల మీదుగా పిలిచే ఈ బ్రహ్మోస్ క్షిపణి శత్రు నౌకలను ముంచేయడంలో అత్యంత వేగవంతమైనది.




**అంతర్జాతీయ మార్కెట్లో 'పినాక, ఆకాశ్' హవా:**
క్షిపణులతో పాటు భారత్ తయారు చేసిన 'పినాక' రాకెట్ లాంచర్ వ్యవస్థకు కూడా ప్రపంచ మార్కెట్లో మంచి గిరాకీ ఏర్పడింది. అర్మేనియా దేశం 2022 లో సుమారు రూ.2,000 కోట్ల విలువైన నాలుగు పినాక రాకెట్ లాంచర్ బ్యాటరీల కోసం ఒప్పందం చేసుకోగా, వీటికి సంబంధించిన గైడెడ్ రాకెట్ వ్యవస్థల మొదటి విడత సరఫరాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ఏడాది జనవరిలో జెండా ఊపి ప్రారంభించారు.నాగ్‌పూర్ ఫెసిలిటీలో తయారయ్యే ఈ పినాక వ్యవస్థను కొనుగోలు చేసేందుకు ఇప్పుడు ఫ్రాన్స్ దేశం కూడా ఆసక్తి చూపుతోంది. మరోవైపు, శత్రువుల డ్రోన్లు, ఫైటర్ జెట్లను గాల్లోనే కూల్చేసే స్వదేశీ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ 'ఆకాశ్' క్షిపణులను కొనుగోలు చేసిన మొదటి విదేశీ దేశంగా అర్మేనియా (వి720 మిలియన్ల ఒప్పందం) నిలిచింది.

**ఇండో-పసిఫిక్ రీజియన్‌పై పట్టు:**
ప్రస్తుతం భారతీయ ఆయుధాలకు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అత్యధిక డిమాండ్ ఉంటోంది. ముఖ్యంగా మయన్మార్, ఫిలిప్పీన్స్, వియత్నాం దేశాలు భారత్ నుంచి భారీగా ఆయుధాలను కొనుగోలు చేస్తున్నాయి. 2020-2025 మధ్యకాలంలో భారత రక్షణ ఎగుమతుల్లో ఈ మూడు ఆగ్నేయాసియా దేశాల వాటానే ఏకంగా 70.1 శాతంగా ఉండటం గమనార్హం.ఒక దశాబ్దం క్రితం, అంటే 2014 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.700 కోట్లుగా ఉన్న భారత రక్షణ ఎగుమతులు, నేడు దాదాపు 50 రెట్లు పెరిగాయని కోటక్ ఇన్స్టిట్యూషనల్ ఈక్విటీస్ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులు, పెరుగుతున్న సైనిక వ్యయాల నేపథ్యంలో రాబోయే 2029 ఆర్థిక సంవత్సరం నాటికి భారత్ రక్షణ ఎగుమతులు రూ. 50,000 కోట్లకు చేరుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు

# బిగ్ షాక్ : డేంజర్ లో 13 కోట్ల మంది భారతీయులు.. సంచలన రిపోర్టు బయటకు.!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, సెంట్రల్ డెస్క్ :** ప్రస్తుతం వాతావరణ మార్పు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిణామాలకు దారి తీస్తోంది. వాతావరణ మార్పు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి జీవితాలు అస్తవ్యస్తంగా మారాయి. అయితే వాతావరణ మార్పునకు సంబంధించి క్లైమేట్ సెంట్రల్ అనే సంస్థ తాజాగా వెల్లడించిన నివేదిక ప్రకారం సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాతావరణ మార్పుల కారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు మాత్రమే కాదు రాత్రి పూట ఉష్ణోగ్రతలు కూడా పెరిగిపోతున్నాయి. దాని కారణంగా రాత్రిళ్లు నిద్ర కరువై దేశవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. రాత్రిళ్లు అధిక ఉష్ణోగ్రతల ప్రభావం దాదాపు 13 కోట్ల మందిపై పడనున్నట్లు తెలిపింది.

**ఇప్పుడే చూసేయండి..!**

2020 నుంచి 2025 మధ్య దేశంలోని దాదాపు 1300 లకు పైగా నగరాల్లో ఈ పరిశోధన జరిపింది. దేశంలోని అనేక నగరాల్లోని ప్రజలు రాత్రిళ్లు అధిక ఉష్ణోగ్రతల కారణంగా నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారని తేలింది. భారత్ లోని నగరాల్లో చెన్నై ఫస్ట్ స్థానంలో ఉంది. చెన్నైలో రాత్రిళ్లు అధిక ఉష్ణోగ్రత కారణంగా అక్కడి ప్రజలు సంవత్సరంలో యావరేజ్ గా 93 గంటల నిద్రను కోల్పోతున్నట్లు నివేదికలో స్పష్టమైంది. చెన్నై తర్వాతి స్థానంలో ముంబై ఉంది. ముంబైలోని ప్రజలు ఏడాదిలో దాదాపు 84 గంటల నిద్రను కోల్పోయారు. ఇక మూడోస్థానంలో కోల్ కతా ఉంది. కోల్ కతాలో ఏడాది కాలానికి అక్కడి ప్రజలు దాదాపు 80 గంటల నిద్రను కోల్పోయినట్లు నివేదికలో తేలింది. ఆ తర్వాత స్థానాల్లో హైదరాబాద్, బెంగళూరు ఉన్నాయి. వాతావరణ మార్పులు ఈ రెండు నగరాల్లో గణనీయంగా పెరిగాయని అందువల్ల ఏటా దాదాపు 8 గంటలు అదనంగా అక్కడి ప్రజలు నిద్రను కోల్పోతున్నారని తేల్చింది. ఈ మేరకు వేడి రాత్రులు దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో సవాల్ గా మారిందని వివరించింది. సాధారణంగా మానవ శరీరంలో నిద్రకు ముందు అలాగే నిద్రలో ఉన్నప్పుడు ఉష్ణోగ్రత తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే రాత్రి వేళల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా మానవ శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గడంలో సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంది. అందువల్ల రాత్రిళ్లు నిద్రలేమి, నాణ్యమైన నిద్ర లేకపోవడం, నిద్రలోంచి



తరచుగా లేచి కూర్చోవడం జరుగుతున్నాయని వివరించారు. అలాగే నగరాల్లోని కాంక్రీట్ బిల్డింగ్, పచ్చదనం లేకపోవడం, పట్టణీకరణ పెరిగిపోవడం.. తదితర కారణాలతో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రతరం అవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్రలేమి కారణంగా ప్రజలు గుండె జబ్బులు, డయాబెటిస్, ఊబకాయం తదితర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. చెట్లను పెంచడం, అర్బన్ ప్లానింగ్ లో కీలక మార్పులు, వాతావరణ పరంగా చర్యలు తీసుకోవడం, పచ్చదనాన్ని పెంచడం.. తదితర కారణాలతో అర్బన్ నగరాల్లో అధిక ఉష్ణోగ్రతలను తగ్గించవచ్చని సూచిస్తున్నారు.

### భువనగిరి పరిధిలోని మహిళా సంఘాలలోని

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది...ఎమ్మెల్యే కుంభం అనిల్ కూమార్ రెడ్డి**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కూమార్ రెడ్డి మున్సిపల్ ఛైర్మెన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ చేతుల మీదుగా చీరల పంపిణీ...**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని మహిళా సంఘాలలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమశీ స్థానిక ఏంఎన్ఆర్ గార్డెన్స్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విచ్చేయగా చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అధ్యక్షత వహించి, కార్యక్రమమునకు విచ్చేసిన మహిళలకు చీరలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా అందులో భాగమే. మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత, వడ్డీలేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు,




వ్యాపారాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ మహిళలను స్వావలంబన దిశగా తీసుకెళ్తోంది” అని అన్నారు. అలాగే “ఇందిరా మహిళా శక్తి, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజాపాలన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోంది. పండుగ వాతావరణంలో ప్రతి మహిళకు కొత్త చీర అందించడమే ఈ పథకం ఉద్దేశ్యం”అని పేర్కొన్నారు. చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, “భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా గౌరవప్రదంగా ఇందిరమ్మ చీరలు అందజేస్తున్నాము. మహిళల సంక్షేమే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్



రెడ్డి నాయకత్వంలో మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేస్తున్నాము. వడ్డీలేని రుణాలు, స్వయం ఉపాధి పథకాలు, ఇందిరా మహిళా శక్తి ద్వారా ప్రతి మహిళను ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దడమే మా ధ్యేయం. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం లబ్ధి ప్రతి అర్హురాలికి చేరేలా చూస్తాము”అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఐఏఎస్, ఎ.భాస్కర రావు, టీపీసీసీ మెంబెర్ తంగళ్ళపల్లి రవి కుమార్, పీసీసీ ప్రధాన కార్య దర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి రేఖా బాబురావు, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, భువనగిరి పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మయన్మార్ తీరంలో 500 మంది జలసమాధి..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16 :** మయన్మార్ తీర ప్రాంతంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. యుద్ధంతో అతలాకుతలమైన మయన్మార్ నుంచి రోహింగ్యా శరణార్థులు ప్రయాణిస్తున్న రెండు పడవలు బంగాళాఖాతంలో మునిగిపోయాయి. ఈ ఘటనలో 500 మంది జలసమాధి అయినట్లు ఐక్యరాజ్యసమితి సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు అంతర్జాతీయ వలసల సంస్థ, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి. ఈ ప్రకటన ప్రకారం.. జూన్ నెలాఖరులో మయన్మార్‌లోని రఖౌన్ రాష్ట్రం నుంచి 500 మందికిపైగా మైనారిటీ రోహింగ్యాలతో రెండు నౌకలు బయల్దేరాయి. 250 మందితో వెళ్తున్న మొదటి పడవ.. బయల్దేరిన కాసేపటికే కాంటాక్ట్ తెగిపోయింది. దాదాపు 280 మందితో వెళ్తున్న రెండో నౌక జూలై 8న మయన్మార్‌లోని ఇరావాడి తీరంలో మునిగిపోయింది. ఈ రెండు ప్రమాదాల్లో 500 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని ఐక్యరాజ్యసమితి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మయన్మార్‌లో దశాబ్దాలుగా రోహింగ్యాలు హింసకు గురవుతున్నారు. దీంతో తమ దేశంలో అణచివేత, అంతర్యుద్ధం నుంచి తప్పించుకునేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సముద్ర మార్గం గుండా బంగ్లాదేశ్, మలేషియా, ఇండోనేషియా, థాయ్‌లాండ్ వంటి దేశాలకు వలస వెళ్తున్నారు. 2017లో లక్షలాది మంది రోహింగ్యాలు మయన్మార్‌ను వీడి బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. 2021లో మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు అనంతరం.. ఈ వలసలు మరింత పెరిగాయి. చెక్క బోట్లలో వందలాది మంది ప్రమాదకరంగా ప్రయాణిస్తూ ప్రాణాలు



కోల్పోతున్నారు. ఇటీవలే ఇలాంటి ఘటనలు పెరిగిపోయాయి. గతేడాది కూడా వందలాది మంది రోహింగ్యాలు సముద్ర మార్గం గుండా ప్రయాణిస్తూ జలసమాధి అయ్యారు.

# మాడ్గి గ్రామంలో తాగునీటి బోర్ల ప్రారంభోత్సవం

**పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిద్దం.ఉజ్వల్ రెడ్డి.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మొగుడంపల్లి, జూలై 16:** మొగుడంపల్లి మండలం పరిధిలోని మాడ్గి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు తాగునీటి బోర్లను గురువారం సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్ధం ఉజ్వల్‌రెడ్డి గార్లు ప్రారంభించారు. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం కోసం ఈ బోర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. బోరు మోటార్ స్టార్టర్ ఆన్ చేసి లాంఛనంగా బోర్లను ప్రారంభించి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,గ్రామ సర్పంచ్ హర్షద్ పటేల్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, ఇమామ్ పటేల్, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, మోహీన్, మరియు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుల సమస్యలపై చక్కర శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జహీరాబాద్ జూలై 16:** తెలంగాణ రాష్ట్ర చెరకు, చక్కెర శాఖ కమిషనర్ సిహెచ్ నర్సిరెడ్డిని గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, సినీ నిర్మాత మల్కాపురం శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. జహీరాబాద్ ప్రాంతంలో అత్యధికంగా సాగు అవుతున్న చెరకు పంట విషయమై చర్చించారు. చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. జహీరాబాద్ చెరకు రైతుల హక్కులు, సంక్షేమం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని శివకుమార్ స్పష్టం చేసారు.

హైదరాబాద్ పల్స్

# కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యా జిహాద్: రాంచందర్ రావు

**“కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్” వంటి ప్రకటనలే ఇలాంటి తీవ్రవాద శక్తులకు మరింత ప్రోత్సాహాన్నిచ్చాయి.**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సైదాబాద్ స్కూల్ హోంవర్క్ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి బుజ్జగింపు రాజకీయాలే కారణమంటూ మండిపడ్డారు.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్ లోని పాత బస్తీలో సైదాబాద్‌లో ఒక పాఠశాలలో, 2వ తరగతి చదువుతున్న ఒక హిందూ విద్యార్థినిని కల్మా పఠించి, వ్రాయమని టీచర్ చెప్పడం సంచలనంగా మారింది. హిందువుల పిల్లలకు ఇచ్చిన హోంవర్క్‌లో కల్మా, సూరా అల్–ఫాతిహా నేర్చుకోమని ఉండటంతో విద్యార్థిని తల్లి యాజమాన్యాన్ని నిలదీసింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాగా వివాదంపై రాజకీయంగా తీవ్ర విమర్శలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ట్వీట్‌లో “ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దీనికి మీరే బాధ్యులు. మీ బుజ్జగింపు రాజకీయాలు, “కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్” వంటి ప్రకటనలే ఇలాంటి తీవ్రవాద శక్తులకు మరింత ప్రోత్సాహాన్నిచ్చాయి. 2వ తరగతి పిల్లలను కల్మా వ్రాయమని బలవంతం చేస్తున్నారని తెలుసుకున్న తర్వాత పాఠశాలను నిలదీసిన ఆ బాలుడి తల్లి ధైర్యానికి నేను సెల్యూట్ చేస్తున్నాను. ఈ ఘటన తీవ్రత ఉన్నప్పటికీ, పాఠశాల యాజమాన్యంపై ఎలాంటి చర్య తీసుకోలేదు. కాంగ్రెస్ పాలనలో హిందువుల పరిస్థితి ఇది. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ విద్యార్థులు, వారి కుటుంబాల పట్ల తనకున్న పూర్తి నిర్లక్ష్యాన్ని బయటపెడుతూ కళ్ళు మూసుకుంది. భారతీయ జనతా పార్టీ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించడమే కాకుండా, తక్షణమే నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది” అని రాంచందర్ రావు రాసుకొచ్చారు.



## ఇస్రోకు భారీ షాక్: 100 మంది సైంటిస్టుల రాజీనామా.. 'గగన్‌యాన్' వేళ కేంద్రం కీలక నిర్ణయం!






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, సెంట్రల్ డెస్క్ :**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో వందకు పైగా శాస్త్రవేత్తలు ఇటీవల రాజీనామా చేయడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. గగన్‌యాన్ సహా దేశ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న అత్యున్నత స్థాయి సైంటిస్టులు మూకుమ్మడిగా వెళ్లిపోతుండటంతో కేంద్ర అంతరిక్ష విభాగం జులై 14న కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రతిభావంతులైన నిపుణులు సంస్థను వీడకుండా ఉండేందుకు రాజీనామా నిబంధనలను కఠినతరం చేస్తూ అంతర్గత మెమోను విడుదల చేసింది.

**మారిన రాజీనామా నిబంధనలు ఇవే**
కొత్త నిబంధనల ప్రకారం, ఇస్రోలోని గ్రూప్ 'ఎ' కేటగిరీకి చెందిన సైంటిఫిక్, టెక్నికల్ సిబ్బంది రాజీనామాలు లేదా స్వచ్ఛంద పదవీ విరమణ విజ్ఞప్తులను ఇకపై డైరెక్టర్లు సాధారణంగా ఆమోదించడానికి వీల్లేదు. 2020లో వారికి ఇచ్చిన వెసులుబాటును రద్దు చేస్తూ.. ఆ ఫైనల్ అప్రూవల్ అధికారాన్ని తిరిగి కేంద్ర అంతరిక్ష విభాగం తన వద్దకే తీసుకుంది. యు.ఆర్.రావు శాటిలైట్ సెంటర్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ వంటి కీలక కేంద్రాలకు ఈ ఆదేశాలు స్పష్టంగా వెళ్లాయి.

**ఎవరు వెళ్లిపోయారు? ఎందుకు?**
నివేదికల ప్రకారం బెంగళూరులోని యు ఆర్ ఎస్ సి నుంచి 80 మంది, తిరువనంతపురంలోని వి ఎస్ ఎస్ సి నుంచి 20 మందికి పైగా అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వీరిలో గగన్‌యాన్ మిషన్ కోసం వాడే ఎల్వీఎం 3 లాంచ్ వెహికల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విక్టర్ జోసెఫ్, చంద్రయాన్-3 లో కీలక పాత్ర పోషించిన ఆదిత్య రాళ్లపల్లి వంటి సీనియర్లు ఉండటం గమనార్హం. ప్రైవేట్ స్పేస్ సెక్టార్ కు దేశంలో అనూహ్యంగా డిమాండ్ పెరగడంతో.. చాలామంది ఇస్రోను వీడి పిక్సెల్, స్కైరూట్, అగ్నికుల్ కాస్మోస్ వంటి స్టార్టప్ కంపెనీల్లో చేరుతున్నారు. జనవరి 2025లో రిటైర్ అయిన ఇస్రో మాజీ చైర్మన్ ఎస్. సోమనాథ్ సైతం 'అగ్నికుల్ కాస్మోస్' బోర్డులో అబ్జర్వర్‌గా చేరడం విశేషం.

**ప్రభుత్వం ఏమంటోంది?**
ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఇది కేవలం పరిపాలనాపరమైన నిర్ణయం మాత్రమేనని స్పష్టం చేశారు. ఇస్రో లాంటి పెద్ద సంస్థలో "చాలామంది వస్తుంటారు, వెళుంటారు" అని ఆయన ఈ రాజీనామాలను తేలికగా కొట్టిపారేశారు. ప్రస్తుతం ఇస్రో చైర్మన్‌గా ఉన్న వి. నారాయణన్ సైతం ఈ పరిస్థితిపై మాట్లాడుతూ.. సీనియర్లు వెళ్లినా ఆ స్థానాల్లో బాధ్యతలు తీసుకోవడానికి ఇతర సిబ్బంది సిద్ధంగా ఉన్నారని.. దీనివల్ల ముఖ్యమైన ప్రాజెక్టులకు ఎలాంటి ఆటంకం ఉండదని భరోసా ఇచ్చారు. గగన్‌యాన్, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రయోగాలు ముందున్న తరుణంలో.. ఇస్రోకు ఈ ఎగ్జిట్ పాలసీ మార్పులు కీలకంగా మారనున్నాయి.

## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

***రాష్ట్రంలో తొలి కంటింజెన్సీ ప్రణాళిక సిద్ధం***

***వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు***

హైదరాబాద్
ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో తొలిసారిగా శాస్త్రీయ అధ్యయనం ఆధారంగా కంటింజెన్సీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారుల కోసం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మండలాల వారీగా, జిల్లాల వారీగా వర్షపాతం లోటు వివరాలను అందుబాటులో ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు మార్గదర్శకాలు రూపొందించామని చెప్పారు. రానున్న రెండు నెలల వాతావరణ అంచనాలను శాస్త్రీయంగా విశ్లేషించి కార్యాచరణ ప్రణాళికలో పొందుపరిచినట్లు వెల్లడించారు. భారత వాతావరణ శాఖ అందించే రోజువారీ, వారంవారీ, నెలవారీ వాతావరణ సమాచారాన్ని సంబంధిత శాఖలతో పంచుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులకు పంటల ఎంపిక, నీటి వినియోగం, సాగు నిర్వహణపై శాస్త్రీయ సూచనలు అందించి పంట నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

### మిషన్ 360: పార్లమెంట్‌లో మోదీ సర్కారు

# బిగ్ ప్లాన్.. ఆ ఆరుగురు ఎంపీలు ఎవరు?

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, సెంట్రల్ డెస్క్ :**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభం కానున్నాయి. లోక్‌సభ సీట్లను పెంచేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను మోదీ ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టవచ్చని భావిస్తున్నారు. ఈ బిల్లుల ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేయడంలో విఫలమైన సంగతి తెలిసిందే. కానీ 3 నెలల తర్వాత ప్రభుత్వం దానిని ఆమోదింపజేయడానికి మళ్లీ ప్రయత్నిస్తోంది.మోదీ సర్కారు పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అయిన మిషన్ 360న సాధించేందుకు తన ప్రయత్నాలను ప్రారంభించింది. మూడింట రెండు వంతుల మద్దతును కూడగట్టేందుకు బీజేపీ తన ప్రయత్నాలను ప్రారంభించగా.. ప్రభుత్వాన్ని ఓడించేందుకు కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి రాజకీయ పావులను కదపడం ప్రారంభించింది. మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ, ఉద్ధవ్ థాకరే శివసేన (యూబీటీ)లలో తిరుగుబాట్లు, శరద్ పవార్ రాజకీయ వైఖరిలో మార్పు ఉన్నప్పటికీ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ఉద్రిక్తతలు తగ్గలేదు. మూడింట రెండు వంతుల మెజారిటీకి ఎన్డీఏ ఇంకా ఆరు అడుగుల దూరంలో ఉంది. అంటే దానికి ఆరుగురు లోక్‌సభ ఎంపీల మద్దతు అవసరం. అందువల్ల, డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు కూడగట్టేందుకు మోదీ ప్రభుత్వం జులై 19న అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

**రాజకీయ మథనంలో నిమగ్నమైన బీజేపీ**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రాజకీయ దృష్టిని ఆకర్షిస్తున్న తరుణంలో బీజేపీలో ఇప్పటికే వరుస సమావేశాలు ప్రారంభమయ్యాయి. గత వారం రోజులుగా బీజేపీ నాయకత్వం పలు కీలక సమావేశాలు నిర్వహించింది. వీటిలో అత్యంత ముఖ్యమైన సమావేశం ప్రధాని మోదీ నివాసంలో జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ బీఎల్ సంతోష్ హాజరయ్యారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు వ్యూహాన్ని రూపొందించడమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం. అయితే ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సమావేశానికి బీఎల్ సంతోష్ హాజరుకావడాన్ని, కొత్త బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బృందాన్ని త్వరలో ప్రకటించవచ్చనే సంకేతంగా కూడా పరిగణిస్తున్నారు.కొత్త జాతీయ బృందం గురించి గత కొన్ని రోజులుగా సంస్థలో విస్తృత చర్చలు జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి కాబోయే కార్యవర్గ సభ్యుల పేర్లను కోరారు. ఈ పేర్ల నుంచి కొత్త బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది.ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ సంస్థాగత మార్పుల గురించే కాకుండా,, వర్షాకాల సమావేశాల సమయంలో ప్రభుత్వ వ్యూహం, ప్రతిపక్షాల వైఖరి, పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బిల్లులపై కూడా వివరంగా చర్చించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ



చర్చలలో, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లుల గురించి చర్చించినట్లుగా సమాచారం.

**బలంగా ఉన్న ప్రభుత్వం:**
ఈ అంశాలపై మోదీ ప్రభుత్వం ముందుకు సాగగలదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రభుత్వం గతంలో కంటే బలమైన స్థితిలో కనిపిస్తుండగా.. ప్రతిపక్షం సాపేక్షంగా బలహీనంగా కనిపిస్తోందని ప్రభుత్వం వాదిస్తోంది. కొన్ని ప్రాంతీయ పార్టీల వైఖరి కూడా ప్రభుత్వానికి కీలకం కావచ్చు. 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకే వంటి పార్టీలు కొన్ని అంశాలపై ప్రభుత్వానికి మద్దతు ఇవ్వవచ్చని ప్రచారం జరుగుతోంది. డీఎంకే రాజకీయ వైఖరి కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా ఉండవచ్చని.. అనేక విషయాలపై కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవచ్చని ఒక సీనియర్ బీజేపీ నాయకుడు అంటున్నారు. ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును డీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది, కానీ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్‌తో డీఎంకే పొత్తు విచ్ఛిన్నమైంది. సభలో కాంగ్రెస్ నుంచి విడిగా కూర్చోవాలని డీఎంకే నిర్ణయించడం, డీఎంకేపై ప్రభుత్వ అంచనాలను మరింత పెంచింది.

**బీజేపీ మిషన్ 360:**
లోక్‌సభలోని మొత్తం 543 స్థానాలను లక్ష్యంగా చేసుకుంది, వాటిలో ప్రస్తుతం మూడు ఖాళీగా ఉన్నాయి. తత్ఫలితంగా రాజ్యాంగాన్ని సవరించడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ, అంటే 360 మంది సభ్యులు అవసరం. ఏప్రిల్‌లో ఎన్డీఏ 298 మంది ఎంపీల మద్దతును పొందింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు ఇప్పుడు 293 మంది ఎంపీల మద్దతు ఉంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి చీలిపోయిన ఎన్సీపీఐకి చెందిన 20 మంది ఎంపీల, అలాగే డీఎంకేకు చెందిన 22 మంది ఎంపీల మద్దతును కూడా ప్రభుత్వం పొందగలిగితే, పార్లమెంటులో ప్రభుత్వ స్థానం మరింత బలోపేతం కావచ్చు. ప్రస్తుత గణాంకాల ప్రకారం, ఎన్డీఏకు ప్రస్తుతం సుమారు 293 మంది ఎంపీలు ఉన్నారు. ఎన్‌సీపీఐ నుంచి 20 మంది, డీఎంకే నుంచి 22 మంది ఎంపీలను కలుపుకుంటే, ఈ సంఖ్య సుమారు 335కు చేరుతుంది. అంతేకాకుండా ప్రభుత్వానికి అప్పుడప్పుడు నలుగురు వైఎస్సార్‌సీపీ ఎంపీలు, ఒక స్వతంత్ర ఎంపీ నుంచి కూడా మద్దతు లభించింది. తత్ఫలితంగా ఈ సంఖ్య సుమారు 340కి చేరవచ్చు. ఇటీవల మహారాష్ట్ర రాజకీయాల్లో కూడా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి.ఉద్ధవ్ థాకరే వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలతో పాటు ఏక్‌నాథ్ షిండే కూడా ఎన్డీఏ మద్దతుకు చేరితే, కూటమి బలం సుమారు 346 ఎంపీలకు చేరవచ్చు. శరద్ పవార్ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు కూడా ప్రభుత్వానికి మద్దతు ఇస్తే, ఎన్డీఏ బలం 354 ఎంపీలకు పెరగవచ్చు. ఈ పరిస్థితిలో మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడానికి మరో ఆరుగురు ఎంపీల మద్దతు మాత్రమే అవసరం అవుతుంది.

**ప్రభుత్వం ఆరుగురు ఎంపీలను ఎలా సమీకరిస్తుంది?**
మోదీ ప్రభుత్వం తన మిషన్ 360ని సాధించడానికి ఇంకా ఆరు అడుగుల దూరంలో ఉంది, అంటే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడానికి దానికి అదనంగా ఆరుగురు ఎంపీల మద్దతు అవసరం. ఈ రాజకీయ సమీకరణాల మధ్య గత కొన్ని రోజులుగా బీజేపీ నాయకత్వం మరింత చురుకుగా ఉంది. హోం మంత్రి అమిత్ షా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సమావేశమయ్యారు. ఆయన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, షిండే వర్గంలో చేరిన ఆరుగురు ఎంపీలతో కూడా విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించడమే అమిత్ షా పర్యటన వెనుక ఉన్న కారణం కావచ్చు. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా ఇటీవల మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు తన మద్దతును తెలిపారు. కానీ ఆయన షరతులను ప్రభుత్వం అంగీకరించడం కష్టం. ఇప్పుడు, ఉద్ధవ్ థాకరే పార్టీకి చెందిన ఎంపీ సంజయ్ రౌత్ కూడా కొన్ని సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరిస్తే, వాటికి మద్దతు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని ఆయన అన్నారు. ఉద్ధవ్ పార్టీకి ముగ్గురు లోక్‌సభ ఎంపీలు ఉన్నారు, వారి మద్దతు కూడా లభిస్తే, ఆ పార్టీకి మూడింట రెండు వంతుల మార్కుకు కేవలం ముగ్గురు ఎంపీల ఓట్లు తక్కువవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో, మమతా బెనర్జీకి మద్దతిస్తున్న ఎనిమిది మంది ఎంపీలలో కొందరి మద్దతును బీజేపీ పొందగలిగితే, అది సులభంగా మూడింట రెండు వంతుల మార్కును చేరుకుంటుంది.వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాల మద్దతు కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జులై 19న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో వర్షాకాల సమావేశాల అజెండాపై ప్రభుత్వం ప్రతిపక్షాలకు, ఇతర రాజకీయ పార్టీలకు వివరించి, పార్లమెంటులో ఏ బిల్లులను ప్రవేశపెట్టనుందో తెలియజేస్తుంది. అనంతరం జులై 20న వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానుండగా.. జులై 21న ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు .వర్షాకాల సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో రాజకీయ కార్యకలాపాలు క్రమంగా పెరుగుతున్నాయి. నిరంతర సమావేశాలు, మారుతున్న రాజకీయ పరిస్థితులు ఈ పార్లమెంట్ సమావేశాలను అత్యంత ముఖ్యమైనవిగా మార్చాయి. ప్రభుత్వం పార్లమెంట్‌లో ఏ ప్రధాన బిల్లులను ప్రవేశపెడుతుంది, వాటి ఆమోదాన్ని నిర్ధారించడానికి ఎలాంటి రాజకీయ వ్యూహాలను అవలంబిస్తుంది అనే దానిపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది.

## హోర్ముజ్ తర్వాత ఎర్ర సముద్రం కూడా బంద్?
## పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16 :**
మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒకవేళ అమెరికా గనుక తమ దేశ విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడికి దిగితే ఎర్రచముద్రం చమురు రవాణా మార్గాన్ని పూర్తిగా మూసివేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇరాన్ యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులను ఆదేశించింది. దీంతో ప్రపంచ ఇంధన సరఫరాకు సరికొత్త, పెనుముప్పు పొంచి ఉందని.. అదే సమయంలో ప్రపంచ మార్కెట్లో చమురు ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని ఇరాన్ ఉన్నత వర్గాలు వెల్లడించారు.ఇరాన్ విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించిన నేపథ్యంలో ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తమ మిత్రపక్షమైన హౌతీ గ్రూపునకు ఇప్పటికే స్పష్టమైన సందేశాలను పంపినట్లు సమాచారం. ఇరాన్ అండతో హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రపు ప్రవేశ ద్వారమైన బాబ్ అల్-ముండేబ్ జలసంధి సమీపంలో భారీగా క్షిపణులు, డ్రోన్లను మోహరించారు. కేవలం ఇరాన్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రపంచ ఇంధన సంక్షోభానికి కొత్త ముప్పు**
ప్రస్తుతం ఇరాన్‌లోని హోర్ముజ్ జలసంధి ఇప్పటికే మూసివేయబడిన సంగతి తెలిసిందే. కాబట్టి ఎర్ర సముద్రంలోని ఓడలు లేదా ఓడరేవులపై హౌతీలు చేసే ఏ దాడి అయినా మిడిల్ ఈస్ట్‌కు చెందిన రెండు ప్రధాన చమురు ఎగుమతి మార్గాలు ఏకకాలంలో స్తంభించిపోతాయి. ఈ ప్రాంతం ఎర్ర సముద్రాన్ని ఏడెన్ గల్ఫ్‌తో కలుపుతుంది. ప్రపంచ చమురు సరఫరాకు ఇది అత్యంత కీలకమైనదిగా పరిగణించబడుతుంది. ప్రపంచ ఇంధన సంక్షోభం, అమెరికాతో ఇరాన్‌కు ఉన్న ప్రధాన వైరం నేపథ్యంలో, ఈ మార్గానికి అంతరాయం కలగడం ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని భావిస్తున్నారు.

**బాంబు దాడితో కాల్పుల విరమణ ఒప్పందం భంగం**
హౌతీలకు సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం.. ఇప్పటికే యెమెన్‌లో ఉన్న ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రతినిధులు బాబ్ అల్-మండేబ్ జలసంధిని ఎప్పుడు మూసివేయాలనే నిర్ణయాన్ని నియంత్రిస్తారు.ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలకు సంకేతంగా.. తమ నియంత్రణలో ఉన్న విమానాశ్రయంపై సౌదీ అరేబియా బాంబు దాడి చేసిందని ఆరోపిస్తూ హౌతీలు ఇటీవల ఆ దేశంపై క్షిపణులను ప్రయోగించారు. దీనితో సౌదీ అరేబియా, ఆ గ్రూపు మధ్య నెలకొన్న ఘర్షణలో నాలుగేళ్ల కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించబడింది. ఈ ముప్పును సౌదీ అరేబియా తీవ్రంగా పరిగణిస్తోందని ప్రాంతీయ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవలి రోజుల్లో హౌతీలు, సౌదీ అరేబియా మధ్య ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రమయ్యాయి. సౌదీ అరేబియా కూడా ఈ తాజా ముప్పును అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది.



# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని రామన్నపేటలో మహాధర్నా

**విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి**

**ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు**

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రామన్నపేట విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నా నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అక్కినపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, బిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు. రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి,, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఎస్ఎస్ఎ ఊరెళ్ళ మహేష్, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్లాపురం గ్రామంలో మంచి నీటి కొరత....

**సర్పంచ్ దృష్టికీ తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వార్డు సభ్యుల ఆవేదన...**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మంచి నీరు రాకపోవడం తో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. మంచి నీటి సమస్య ఉందని పలుమార్లు గ్రామ సర్పంచ్ దృష్టికీ తీసుకెళ్లిన గాని సమస్యనీ అసలు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు నీళ్ల ట్యాంకర్ తెచ్చుకొని వాడుకొనే పరిస్థితి తీసుకొచ్చిన సర్పంచ్ ఈ రకంగా గ్రామంలో లోని సమస్యలు తీర్చకపోతే గ్రామ సర్పంచ్ ఉండి ఏం ఉపయోగం అని గ్రామ 6 వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి వార్డులో ఈ సమస్య తీవ్రతరంగా ఉన్నదని , గ్రామపంచాయతీ సిబ్బందిపై కూడా ప్రజలు దురుసుగా ప్రవర్తించటం ఇబ్బందికరంగా ఉన్నదని అసలు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ సమస్యకు బాధ్యులు కాదని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కొందరు సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయని ప్రజలు గమనించాలి అని అన్నారు. ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు చెక్క రాము, పల్లెపాటి శేఖర్, తోట రాము, గుజ్జు బాన్నమ్మ, పిట్టల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# SPORTS

## అర్జెంటీనాకు అనుకూలం అంటూ ఫిఫాపై ఆరోపణలు..

### ఎట్టకేలకు మౌనం వీడిన మెస్సీ




వరల్డ్ కప్‌లో అర్జెంటీనాకు ఫిఫా అనుకూలంగా వ్యవహరిస్తోందంటూ వస్తున్న ఆరోపణలపై ఆ జట్టు కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఎట్టకేలకు స్పందించాడు. తమ విజయాల్లో ఎలాంటి పక్షపాతం లేదని స్పష్టం చేశాడు. కష్టపడి ఆడిన ఫలితంగానే ఈ స్థాయికి చేరుకున్నామన్నాడు. ఎవరూ తమకు అనుకూలంగా ఏదీ ఇవ్వలేదని, ప్రతి గోల్ వెనుక ఎంతో కష్టం ఉందని తేల్చిచెప్పాడు. సెమీఫైనల్లో ఇంగ్లండ్‌పై అర్జెంటీనా విజయం సాధించి వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే."మేం గత నాలుగేళ్లుగా అత్యుత్తమ జట్టుగా నిలిచాం. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా వాస్తవం మారదు. వరుసగా రెండు ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరడం చాలా అరుదైన విషయం. మేం సాధించింది అదృష్టంతో కాదు. మా ఆటతోనే ఈ స్థాయికి వచ్చాం" అని మెస్సీ విమర్శకులకు గట్టిగా బదులిచ్చాడు.ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓడిపోయి ఉంటే మరోసారి ఎన్నో ఆరోపణలు వచ్చేవని కూడా మెస్సీ వ్యాఖ్యానించాడు. అయితే మైదానంలో తామే మెరుగైన జట్టుగా నిలిచామని, అందుకే ప్రత్యర్థికి అలాంటి అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. ఇలాంటి కీలక మ్యాచ్‌ల్లో చరిత్ర సృష్టించే సంఘటనలు జరుగుతుంటాయని పేర్కొన్నాడు.ఈ ప్రపంచకప్‌లో అర్జెంటీనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు గ్రూప్ దశ నుంచే మొదలయ్యాయి. అల్జీరియాతో మ్యాచ్‌లో మెస్సీ చేసిన టాకిల్‌పై చర్యలు తీసుకోలేదంటూ ఆ దేశం అధికారికంగా ఫిర్యాదు చేసింది. ఈజిప్ట్‌తో మ్యాచ్‌లో వీఏఆర్ నిర్ణయం, స్విట్జర్లాండ్‌తో మ్యాచ్‌లో రిఫరీ నిర్ణయాలపై కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ పరిణామాల తర్వాత అర్జెంటీనాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న విమర్శలు సోషల్ మీడియాలో మరింత పెరిగాయి

## విరాట్ కోహ్లీ సక్సెస్ రహస్యం అదే..

**ఆసక్తికర విషయం చెప్పిన అభిషేక్ నాయర్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అపారమైన విజయాల వెనుక ఉన్న అసలు రహస్యం, తన ఆట పద్ధతులపై అతనికి ఉన్న అచంచలమైన నమ్మకమేనని భారత మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ అన్నాడు. గతంలో ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సమయంలో జరిగిన ఒక సంభాషణను గుర్తుచేసుకుంటూ, కోహ్లీ మైండ్‌సెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ నాయర్ ఈ విషయాలను పంచుకున్నాడు.కొన్నేళ్ల క్రితం ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ వరుసగా రెండుసార్లు డకౌట్ అయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అప్పుడే తాను భారత జట్టు సహాయక కోచ్ పదవి నుంచి తప్పుకున్నానని, అయినా కోహ్లీతో టచ్‌లో ఉన్నానని నాయర్ తెలిపాడు. "ఆ సమయంలో నేను కోహ్లీకి ఫోన్ చేసి, అంతా బాగానే ఉందా? ఏమైనా మాట్లాడాలనుకుంటున్నావా? అని అడిగాను. దానికి కోహ్లీ చాలా ప్రశాంతంగా 'అంతా బాగానే ఉంది. ఇదంతా ఆటలో భాగమే' అని సమాధానమిచ్చాడు" అని నాయర్ చెప్పాడు.ఆ తర్వాత తాను ఒక టెక్నికల్ విషయాన్ని గమనించానని, దాని గురించి చెప్పాలనుకుంటున్నానని కోహ్లీ అనుమతి కోరానని నాయర్ తెలిపాడు. "నేను 'ఒక విషయం గమనించాను. వింటావా?' అని అడిగాను. దానికి అతను నవ్వుతూ 'వద్దు, నేను నా పద్ధతిలోనే చేస్తాను' అని సున్నితంగా తిరస్కరించాడు. నాకు నవ్వొచ్చింది. ఆ తర్వాతి మ్యాచ్ అనంతరం నాకు అతడి నుంచి 'నేను నా పద్ధతిలోనే చేశాను' అనే సమాధానం వచ్చింది" అని నాయర్ ఆ సంభాషణను వివరించాడు.ఈ ఒక్క సంఘటన విరాట్ కోహ్లీ ఎంతటి గొప్ప ఆటగాడో చెబుతుందని నాయర్ అభిప్రాయపడ్డాడు. "నా దృష్టిలో విరాట్ కోహ్లీ గొప్పతనానికి ఇదే నిదర్శనం. కఠిన సమయాల్లో ఎలా ఆడాలో గొప్ప ఆటగాళ్లకు బాగా తెలుసు. మనం విశ్లేషించగలం, ఊహించగలం. కానీ, వాళ్లు అంతర్జాతీయ స్థాయిలో పదేపదే రాణించి నిరూపించుకున్నారు. అందుకే విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్లంటే నాకు అపారమైన గౌరవం" అని నాయర్ తెలిపాడు. తమ మీద తమకు ఉన్న ఈ నమ్మకమే వారిని మిగతా ఆటగాళ్ల నుంచి ప్రత్యేకంగా నిలుపుతుందని పేర్కొన్నాడు.



## టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర..

# మేజర్ లీగ్ క్రికెట్‌లో వరల్డ్ రికార్డ్స్ బద్దలు

మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) 2026 సీజన్‌లో పరుగుల సునామీ సృష్టించిన వాషింగ్టన్ ఫ్రీడమ్, టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక లక్ష్యాన్ని ఛేదించి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ (110 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో డిఫెండింగ్ ఛాంపియన్ ఎంఐ న్యూయార్క్‌పై 6 వికెట్ల తేడాతో వాషింగ్టన్ చారిత్రక విజయం సాధించింది. ఈ గెలుపుతో వాషింగ్టన్ జట్టు ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించింది.ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్, నికోలస్ పూరన్ (31 బంతుల్లో 100) మెరుపు సెంచరీతో నిర్ణీత ఓవర్లలో 266 పరుగుల భారీ స్కోరు సాధించింది. పూరన్ ఎంఎల్‌సీ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన శతకాన్ని నమోదు చేశాడు. అతనికి తోడుగా కీరన్ పొలార్డ్ (25 బంతుల్లో 64) కూడా సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో పొలార్డ్ టీ20 క్రికెట్‌లో 1,000 సిక్సర్లు కొట్టిన రెండో ఆటగాడిగా (క్రిస్ గేల్ తర్వాత) రికార్డు సృష్టించాడు.267 పరుగుల అసాధ్యమనుకున్న లక్ష్యంతో బరిలోకి దిగిన వాషింగ్టన్ ఫ్రీడమ్, ఆరంభంలో 10 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్, వికెట్ కీపర్ ఆండ్రీస్ గౌస్ (51 బంతుల్లో 132) కలిసి విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు రికార్డు స్థాయిలో 241 పరుగుల





భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. కేవలం 48 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 110 పరుగులు చేసిన స్మిత్ అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. దీంతో వాషింగ్టన్ 18.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఇప్పటివరకు టీ20ల్లో అత్యధిక ఛేదన రికార్డు (265) ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ పేరిట ఉండేది. ఇప్పుడు వాషింగ్టన్ ఆ రికార్డును బద్దలుకొట్టింది.గతేడాది ఫైనల్‌లో ఎంఐ న్యూయార్క్ చేతిలో ఓటమి పాలైన వాషింగ్టన్, ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. ఇవాళ జరిగే ఛాలెంజర్ మ్యాచ్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్, శాన్‌ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌తో తలపడుతుంది. ఇందులో గెలిచిన జట్టు ఈ నెల 18న జరిగే ఫైనల్‌లో లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌ను ఢీకొంటుంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.